Follow: @ANNTELUGU

13-06-2026


ANN తెలుగు

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 162 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్



స్టాక్ మార్కెట్ లో
## జోష్
రూ.7 లక్షల కోట్ల లాభాలు
02



వస్తున్నా మీ కోసం
పొలిటికల్ ఎంట్రీపై
రాఘవ లారెన్స్
## క్లారిటీ
02



నిలోఫర్ కేఫ్ కు
అగ్నిమాపక
శాఖ షాక్
ఎన్వోసీ
## రద్దు
02




ఏ ఎన్ ఎన్, మహా పత్రిక ఎఫెక్ట్

రియల్ మాఫియా అరాచకం పై ఏ ఎన్ ఎన్, మహా పత్రిక సంయుక్తంగా చేసిన ఆపరేషన్..సంగారెడ్డి జిల్లాలో ప్రకంపనాలు సృష్టించింది.. ఫామ్ ల్యాండ్ పేరుతో అక్రమంగా దందా సాగిస్తున్న రియల్ మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.. ఆఫీసులో కంప్యూటర్లు, లాప్ ట్యాపులు, వేరే ప్రాంతానికి తరలించినట్లు తెలిసింది.. తేలుకుట్టిన దొంగల్లా డైరెక్టర్లు, సెల్స్ మేన్స్, సిబ్బంది అండర్ గ్రౌండ్ కు వెళ్లినట్లు విశ్వసనీయసమాచారం

# శ్రీకారం ఐకానిక్ మాయాజాలం


## ఫామ్ ల్యాండ్ పేరుతో దోపిడీ

- గుంటల్లో రిజిస్ట్రేషన్లు గజాల్లో అమ్మకాలు
- కోట్ల రూపాయలు చేతులు మారుతున్న వైనం
- గడప దాటని జిల్లా పంచాయితీ అధికారి
- రియల్టర్లకు సహకారం అందిస్తున్న గ్రామ కార్యదర్శి
- ఐటీ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల జాడేది..?
- ఏ సీ బీ అధికారులు దృష్టి సారిస్తేనే అవినీతి అధికారులకు చెక్

02




మనూర్ మండలం, దావూర్ కేంద్రంగా శ్రీకారం ఫామ్స్ ప్రవేట్ లిమిటెడ్ ఐకానిక్ హౌజింగ్ ఫామ్స్ పేరుతో రియల్ ఎస్టేట్ కంపెనీ మాయాజాలం ప్రదర్శించి ఫామ్ ల్యాండ్ ను అమాయకులకు ప్లాట్లు అంట గట్టి నిలువు దోపిడీకి తెగబడింది .. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే అధికారులు, ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కయ్ రియల్ ముసుగులో అక్రమ దందాకు తెగబడుతోంది... గజాల్లో అమ్మకాలు జరుపుతూ గుంటల్లో రిజిస్ట్రేషన్లు చేస్తూ తహసీల్దార్లు సొంతింటికే కన్నం వేస్తున్నారని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అక్రమ దందాలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నప్పటికి ఆదాయ పన్ను, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలు పత్తాలేకుండా పోవటంతో రియల్ మాఫియా పెట్రేగి పోతోందని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.. ఏ సీ బీ అధికారులు దృష్టి సారిస్తేనే అవినీతి అధికారుల అక్రమ వసూళ్లకు చెక్ పడుతోందని మండల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు



రాహుల్ టీంలోకి
# ఇద్దరు తెలంగాణ మంత్రులు

## ఇంఛార్జ్ సహా కీలక మార్పులు?

- ఓ కీలకమంత్రికి స్పీకర్ పదవి లేదా జాతీయప్రధానకార్యదర్శి ఇచ్చే అవకాశం
- మరో కీలకమంత్రికి మహారాష్ట్ర ఇన్ ఛార్జితో పాటు రాహుల్ టీంలో కీరోల్?
- కేబినెట్ లోకి పీసీసీ చీఫ్ ? గడ్డం ప్రసాద్‌కు కేబినెట్ బెర్త్ దాదాపు ఖరారు
- తెలంగాణపై బీజెపి ఫోకస్ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ అలర్ట్
- ఆగస్టులో ఇండియా కూటమి కీలక సమావేశం

02

(ఢిల్లీ మహా):
తెలంగాణ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. కర్నాటక రాజకీయం సాఫీగా సద్దుమణగడంతో.. తెలంగాణపై కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఫోకస్ చేసింది. కీలక నిర్ణయాలకు సై అంటోంది. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు మంచి పట్టు చిక్కడంతో దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడుకోవాలని కాంగ్రెస్ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ప్రస్తుతం దక్కించుకున్న పట్టు సడలకుండా కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. కర్ణాటకలో సీఎం మార్పు చేసిన నాయకత్వం.. ఇక, తెలంగాణలో అవసరమైన నిర్ణయాలకు సిద్ధమైంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రులుగా ఉన్న ఇద్దరిని ఏఐసీసీలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మార్పు పైన చర్చ మొదలైంది మిగతా 2వ పేజీలో



తెలంగాణ, ఏపీలో
## నియోజకవర్గాల సంఖ్య పెంచాలి
- మీనాక్షి నటరాజన్ అంశంపై సిట్ వేయాలి
- వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరే
- మీడియా చిట్ చాట్ లో కేటీఆర్

02



02

## ఆటో ఎక్కిన “బండి”

మోదీ పుష్కర పాలన ఎట్లుంది?

మోదీ పాలనా విజయాలపై ఆటో డ్రైవర్ కు పుస్తకాలను అందించిన కేంద్ర మంత్రి



మహారాష్ట్రను ఒప్పించే వరకు
# కేబినెట్‌కు రానని కిషన్‌రెడ్డి చెప్పలేరా?

మీనాక్షిపై అసలు కేసేలేదు..
ఆర్వో బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారు

- కిమ్ లాగానే బిజెపి నేతల ప్రవర్తన
- బిజెపి ప్రజాస్వామ్య వ్యతిరేకి.. మహిళా వ్యతిరేకి
- వివాదం నుండి బయటపడేందుకే మా పై దాడి
- పవన్ ఎప్పుడైనా తెలంగాణ రావొచ్చు
- ఏపీలో జగన్ సభలకు పవన్ అనుమతి నిరాకరించడం లేదా?
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్

03

## మీనాక్షి పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
02







## రాహుల్ గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

### ప్రియాంకు కలిసిన పీసీసీ చీఫ్ మహేష్

ఢిల్లీ, మహా : ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, పలు కీలక అంశాలపై వీరి మధ్య చర్చ జరిగింది. మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని సీఎం ఆ తర్వాత మీడియాతో చెప్పారు. మరోవైపు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ఇన్ ఛార్జి ప్రియాంకగాంధీతో భేటీ అయ్యారు.



## స్టాక్ మార్కెట్‌లో జోష్

**రూ.7 లక్షల కోట్ల లాభాలు**

**మహా :** ఇండియన్ స్టాక్ మార్కెట్ పండగ చేసుకుంది. ఎన్నాళ్ళో వేచిన ఉదయం అన్న ట్లుగా చాలా రోజుల తర్వాత భారీ లాభాలతో ముగిసింది. వీకెండ్ శుక్రవారం రోజంతా మార్కెట్ అంతకంతకూ పెరుగుతూ ఇన్వె స్టర్లను హ్యాపీ చేసింది. మొత్తం 2 శాతం పెరుగుదలతో 7 లక్షల కోట్ల సంపద క్రియేట్ అయ్యింది. సెన్సెక్స్ 16 వందల 95 పాయింట్లు, నిఫ్టీ 461 పాయింట్లు లాభాల్లో ముగిసింది. 2026, జూన్ 12వ తేదీ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 75 వేల 527 పాయింట్ల దగ్గర ముగిసింది. నిఫ్టీ 23 వేల 622 దగ్గర క్లోజ్ అయ్యింది. అన్ని స్టాక్స్ లోనూ కొనుగోళ్లు జరిగాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గ టంతోపాటు భారతీయ రూపాయి విలువ బలపడింది. డాలర్ తో రూపాయి మారకం విలువ 60 పైసలు బలపడి.. 95 రూపాయల 25 పైసలకు చేరింది. యుద్ధం ఉద్రిక్తతలు తగ్గటం, ముడి చమురు ధరలు దిగిరావటం, రూపాయి విలువ బలపడటం వంటి కారణా లతో స్టాక్ మార్కెట్ లో జోష్ పెరిగింది. ఇన్వె స్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టారు.

# శ్రీకారం ఐకానిక్ మాయాజాలం

**(స్పెషల్ టాస్క్ ఫోర్స్ )**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్, మావూర్ మండలం దావూర్ కేంద్రంగా శ్రీకారం ఐకానిక్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ ఫామ్ ల్యాండ్ పేరుతో అక్రమాలకు తెగబడుతోంది. హెచ్ ఎం డీ ఏ, డీ టీ సీ పీ, రేరా వంటి సంస్థల నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే బంజార భూముల్లో అడ్డగో లుగా ప్లాట్లు వేసి అమాయకులకు అంట గట్టి సొమ్ము చేసుకొంటుంది. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధి కారులు, ప్రజాప్రతినిధులకు అడిగినంత ముడుపులు ముట్టజెప్పటంతో రియల్ మాఫియాను తమ భుజస్కం దాలపై వేసుకున్నారని, దాంతో వారి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా పంచాయితీ అధికారులు కా ర్యాలయం గడపదాటక పోవటం,పర్యవేక్షణ లేకపోవ టంతో జిల్లాలో ఫామ్ ల్యాండ్ల హవ్వా కొనసాగుతోందని స్థానిక ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఫామ్ ల్యాండ్ లో రోడ్లు వేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ విచ్చలవిడిగా రోడ్లు వేస్తున్నారని రియల్ మాఫియా కనుసన్నల్లోనే గ్రామ పంచాయితీ కార్యదర్శి పనిచేస్తున్నాడని స్థానికు



WWW.MAHAADAILY.COM | జనరల్ వార్తలు | GENERAL NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 12-06-2

రియల్ మాఫియా అరాచకం

(స్పెషల్ టాస్క్ ఫోర్స్ )

లు ఆరోపిస్తున్నారు.. మండలంలోని వివిధ గ్రామాల్లో వెలిసిన రియల్ ఎస్టేట్ కు సంబంధించిన బోర్డ్స్, ఫ్లెక్సీ లను గ్రామ పంచాయితీ సిబ్బందితో అదనపు కలెక్టర్ తొలిగించారు.కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేసి మూడు నాళ్ల ముచ్చటగా తిరిగి బోర్డ్స్, ఫ్లెక్సీ లు దర్శనమివ్వటం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం.

### నిఘా వ్యవస్థలు నిద్రపోతున్నాయా..?

రాష్ట్రంలో జరుగుతున్నా సమాచారన్ని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు జారమోసే నిఘా వ్యవస్థలు నిద్రపోతు న్నాయానే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వెనుకపడ్డ రూరల్ ప్రాంతమైన నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ ను అడ్డాగా చేసుకొని సిటీ లోని నిజాంపేటలో ఓ రియల్ కంపెనీ శ్రీకారం పేరుతో కార్పొరేట్ ఆఫీసను ఏర్పాటు చేసి వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తోంది.రియల్ మాఫియా కష్టమర్లను ఫామ్ ల్యాండ్ లకు తరలించేం దుకు ప్రతి ఆదివారం వందలాది కార్లను ఏర్పాటు చేసి వెజ్, నాన్ వెజ్ వంటకాలతో ఆకట్టుకొని ముగ్గులోకి దింపుతోంది.ఈ పద్దతిలోనే వేరు వేరు పేర్లతో రియల్ మాఫియా ఈ ప్రాంతంలో తిష్ట వేసి వందలాది ఎకరాల్లో ఫామ్ ల్యాండ్ల పేరుతో ప్లాట్లు గుంటల్లో విక్రయించి వేల కోట్ల రూపాయల నల్ల ధనాన్ని వెనకేసుకొంటుంది. అక్ర మార్గంలో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నప్ప టికీ దాడులు జరపాల్సిన ఆదాయపన్ను శాఖ, అక్రమా ర్కులపై కొరడా ఝుళిపించాల్సిన విజిలెన్స్ అండ్ ఎన్ఫో ర్స్మెంట్ శాఖలాధికారులు పత్తా లేకుండా పోయారని దాంతో రియల్ మాఫియా ఆగడాలకు హద్దే లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆక్షేపిస్తున్నారు.ఈ మధ్య కాలంలో ఏ సీ బీ అధికారుల దాడుల్లో రెవెన్యూ అధికా రులే ఎక్కువ పట్టుపడ్డారు. కాబట్టి ఐటీ, విజిలెన్స్, ఎన్ఫో ర్స్మెంట్, ఏ సీ బీ అధికారులు మూకుమ్మడిగా దాడులు చేస్తే అవినీతి అధికారులతో పాటు రియల్ మాఫియా అక్రమార్జనకు చెక్ పెట్టవచ్చునని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు.








# రాహుల్ టీంలోకి ఇద్దరు తెలంగాణ మంత్రులు

**( మొదటి పేజీ తరువాయి )**

. ఇక.. కేబినెట్ ప్రక్షాళన ఖాయమైంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా మార్పులు చేర్పుల పై కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణకు చెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించేలా నిర్ణయం చేసి నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలు జరగబోయే గోవా, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, ఉత్తరప్రదే శ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు ఇంచార్జి లుగా బలమైన నాయకులను నియమించాలని పార్టీ పెద్దలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు చెబుతు న్నారు. తెలంగాణ మంత్రివర్గంలో కీలకంగా ఉన్న ఇద్దరు మంత్రుల సేవలను పార్టీ కోసం వినియోగించు కోవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మంత్రులను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నియమించి వారికి ఆయా రాష్ట్రాల ఇంచార్జ్ బాధ్యతలను కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసారు. వీరిలో ఒకరు గతంలో ముఖ్య మంత్రి పదవి ఖరారు విషయంలో వార్తల్లో నిలిచారు. మరో మంత్రి పార్టీ అధినాయకత్వానికి అత్యంత సన్ని హిత నేతగా గుర్తింపు దక్కించుకున్నారు.

**తెలంగాణ కేంద్రంగా నిర్ణయాలు**

రాహుల్ టీంలోకి తీసుకోవాలనుకున్న ఇద్దరిలో దక్షిణ తెలంగాణ కు చెందిన మంత్రికి మహారాష్ట్ర వ్య వహారాల బాధ్యతలను అప్పగించే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియా కూటమి తరువాతి సమావేశం హైదరాబాద్ లో నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేయటంతో కాంగ్రెస్ వారికి అవకాశం ఇవ్వకూడదని గట్టి పట్టుదలతో ఉంది. అందులో భాగంగా రేవంత్ కేబినెట్ ప్రక్షాళనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే.. కొత్త సమస్యలు రాకుండా .. సామాజిక సమీకరణాలు పక్కాగా అమలు చేసే విధంగా కసరత్తు చేయాలని ని ర్దేశించారు. పార్టీలో పదవుల పైనా ఆలోచన చేస్తున్నా రు. కాగా.. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ గా ఉన్న మీనాక్షి నటరాజన్‌ను మార్చే అవకాశం ఉందని తెలు స్తోంది. ఈ దిశగా ఇప్పటికే సంకేతాలిచ్చారు. పార్టీ శ్రేణుల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించి ఉత్సాహాన్ని పెంచా ల్సిన అవసరం ఉందని చర్చ జరుగుతోంది. మరోవైపు పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసు కుంటారన్న ప్రచారం జరుగుతోంది. మొత్తంగా రాష్ట్ర కాంగ్రెస్ లో సమూల మార్పులపై.. 2029 విజయంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. పంజాబ్ రాష్ట్రవ్యవహారాల ను అధ్యయనం చేసి కీలకనివేదిక ఇవ్వమని మీనాక్షి నటరాజన్ కమిటీని ఏఐసీసీ కోరింది.

**ఎవరెవరో..**

కొత్తగా కేబినెట్ లో గడ్డం ప్రసాద్ కుమార్, మహేష్ గౌడ్, ఆది శ్రీనివాస్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రావడం ఖాయమన్న చర్చలు, ప్రచారాలు జరుగుతు న్నాయి. రాష్ట్ర నూతన ఇన్ ఛార్జిగా మాణిక్ ఠాక్రేను నియమించే అవకాశముందన్న చర్చ జరుగుతోంది. మొత్తంగా రానున్న రెండు, మూడు మాసాల్లో కాంగ్రెస్ లో సంచలన మార్పులకు ఆస్కారముందని వినబడు తోంది.



# ఆటో ఎక్కిన "బండి"

**కరీంనగర్, మహా :** నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై వివరిస్తూ వివిధ వర్గాలను కలుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఆటో డ్రైవర్ ను కలిశారు. ఆటోలో ఎక్కి కాసేపు ప్రయాణించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గం రేకొండ గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రేకొండ ఆటో స్టాండ్ వద్ద ఆగారు. కరీంనగర్ వైపు వెళుతున్న ఆటోలో ఎక్కారు. దిలీప్ అనే ఆటో డ్రైవర్ ను పలకరిస్తూ మోదీ 12 ఏళ్ల పాలన ఎట్లుందంటూ ఆరా తీశారు. "మోదీ గారు అనేక పథకాలను అమలు చేశారు. ఉచిత బియ్యం మోదీ ఇస్తున్నారు. ఉజ్వల గ్యాస్ ఇస్తున్నారు. గ్రామాలకు రోడ్లన్నీ మోదీ ప్రభుత్వం వేసినవే. జాతీయ రహదారుల పైసలన్నీ కేంద్రానివే. కరీంనగర్, జగిత్యాలకు నిధులు మంజూరు చేశారు. 12 లక్షల ఉద్యోగాలిచ్చారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున పైసలిస్తున్నారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతు న్నాయి"అని వివరించారు. "దేశంలో 4 వేల రోజు లకుపైగా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రధాని మోదీ. ఆయన నిరంతరం పేదల కోసమే పనిచేస్తున్నారు. పేదల పాలిట దేవుడు నరేంద్రమోదీ. ఆటో డ్రైవర్ గా నువ్వు రోజు కనీసం వంద మందినైనా కలుస్తుంటావ్. రాజకీయాలకు అతీతంగా మోదీ ఈ దేశానికి చేస్తున్న మంచి పనులను చెప్పాలి. మోదీగారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుందాం"అని చెప్పారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపైనా బండి సంజయ్ ఆరా తీశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నా రంటూ ఆటో డ్రైవర్ బదులిచ్చారు. ఏ వర్గాలు ఎక్కు వగా కోపంగా ఉన్నాయని అడిగితే "మా ఆటో ఎక్కే వాళ్లలో మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు"అని పేర్కొనడం గమనార్హం. మోదీ పాలనను ప్రస్తావించగా 'యువకులు, మహి ళలంతా మోదీ పాలన బాగుందంటున్నారు. నేను కూడా మోదీ అభిమానినే"అని బదులివ్వడం విశేషం.

# తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలి

**హైదరాబాద్, మహా :** ప్రతి అంశంపై సిట్ వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అంశంపై కూడా సిట్ వేయాలని బీఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కేటీఆర్ మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుం డా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో, మీనాక్షి నటరా జన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారని ఆయన అభిప్రాయ పడ్డారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసని అన్నారు. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసి అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయం టూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేసినట్లు జరుగుతున్న ప్రచారంపై కూడా కేటీఆర్ స్పందించా రు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారన్నారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నేతలే ఆరోపించారని, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని కేటీఆర్ రోపించారు. ప్రస్తుత సీఎం కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్నారని, ఆయన పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యా నించారు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని ఆయన రెన్యూవల్ సీఎం అని అంటూ షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమ



న్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదని, అయితే ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని కేటీఆర్ ఆరోపించారు. చినుకు పడితే హైదరాబాద్ చిత్తడి అవుతుందని, ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? నిలదీశారు. ఫ్యూచర్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి ఊహల్లో బతుకుతున్నాడ ని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొత్త సిటీ నిర్మాణం కంటే ఉన్న హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరి పోతుందని తన మనసులోని మాటను కేటీఆర్ బయ టపెట్టారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని, వర్షాకాలం తొలి వానతకే నగరం చెరువులను తలపించిందన్నారు. ఇందుకు రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమని ఆరోపించా రు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో వందల చెరువులను సుందరీ కరించామని గుర్తు చేశారు. ఇకనైనా ప్రతిపక్షాలను తిట్టడం ఈపేసి సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

**నియోజకవర్గాల విభజన చేపట్టాలి**

జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందని, దేశం మొత్తం కాకున్నా తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలని కేటీఆర్ అన్నారు. జమిలి ఎన్నికలపై ప్రస్తావించగా ఆ విషయం ఇప్పుడే చెప్పలేమన్నారు. డీలిమిటేషన్ లో దక్షిణాదికి అన్యాయం జరిగితే సహించేది లేదని తేల్చి చెప్పారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షి స్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఇంతకన్నా అన్యాయం మరోటి లేదన్నారు.

**కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుంది**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఖచ్చితంగా పార్టీ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుందని, అయితే ఎప్పటి నుంచి మొదలు పెడతారన్నది ఖచ్చితంగా చెప్పలే నన్నారు. సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోందని, ఇప్పటికే 60 నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వ హించడం జరిగిందని, మిగతా నియోజకవర్గాల్లో త్వ రలోనే పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ పై ప్రజల్లో రోజు రోజుకూ వ్యతిరేకత తీవ్ర మవుతోందని, రాబోయే 15 సంవత్సరాల వరకు కాంగ్రెస్ కు ఓటేసేందుకు ప్రజలు భయపడేలా పరిస్థితి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని, కాంగ్రెస్ మూడవ స్థానానికి పరిమితమవడం ఖాయ మన్నారు. ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ఒంటరిగా నే పోటీ చేస్తుందన్నారు.



# లోక్ అదాలత్‌తో వేగంగా న్యాయం..

**రాజీ కేసులు అధికంగా పరిష్కరించాలి..**
**– న్యాయవాదులతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేందర్ సమావేశం**

**మణుగూరు, మహా :** పెండింగ్‌లో ఉన్న రాజీ చేయద గిన కేసులను జూన్ 20న నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో పరిష్కరిం చుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి రాజేందర్ న్యాయవా దులకు సూచించారు. స్థానిక మణుగూరు కోర్టులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్ తదితర రాజీ చేయదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్‌కు తీసుకురావాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కారమవుతాయని, దీనివల్ల కక్షిదారు లకు సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యా యవాదులు తమ వద్ద ఉన్న రాజీ కేసులను గుర్తించి సంబంధిత కక్షిదారులను హాజరుపరచాలన్నారు. న్యాయవాదుల సహకారంతో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించి ప్రజల్లో న్యాయ సేవలపై మరింత విశ్వాసం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మణుగూరు కోర్టు న్యాయమూర్తి కంబపు సూరి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురుకృష్ణ, జనరల్ సెక్రటరీ వీర మధుసూదన్, న్యాయవాదులు కుర్మ విజయరా వు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, వీరంకి పద్మావతి, వాసవి, రమేష్, సునీత, సుస్మిత, ప్రియాంకతో పాటు కోర్టు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**బెల్లంపల్లి, మహా:** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మి కులకు వేతనాలు పెంచిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు పూలమాల తో సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దావస్వాతి రమేష్‌బాబు ల ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికు లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి కార్మిక బంధువు కార్మికుల హృదయ నేత రాష్ట్ర కార్మిక మాజీ మంత్రివర్యులు బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిని సన్మానించడం తమ అదృష్టమని పేర్కొన్నారు . స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో పాటు ము న్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు లు కాంట్రాక్టు కార్మికులకు నెలసరి జీతం12 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం నెలసరి జీతాన్ని 15 వేలకు పెంపుదల చేసి కార్మికుల కష్టాన్ని గు ర్తించారని ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కార్మికు లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, గెల్లి రాజలింగ్ యాదవ్, ముచర్ల మల్లయ్య, కటకం సతీష్ , బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ లేబర్ కాంట్రాక్టర్ కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వస్తున్నా మీ కోసం
## పొలిటికల్ ఎంట్రీపై రాఘవ లారెన్స్ క్లారిటీ

**చెన్నై, మహా :** ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, డైరెక్టర్ రాఘవ లారెన్స్ తన పొలిటి కల్ ఎంట్రీపై కీలక ప్రకటన చేశారు. ప్రజలు, అభిమానులకు నిర్ణయం వదిలేస్తూనే... తాను రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని అనుకుం టున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. ప్రజలు, అభిమానులు ఆమోదిస్తేనే తాను పొలిటికల్ ఎంట్రీ ఇస్తానని... లేదంటే ఆ ఆలోచన విర మించుకుంటానని లారెన్స్ చెప్పారు. 'ఈ వీడియో చూసిన తర్వాత దయచేసి మీ సల హాలను కామెంట్స్‌లో పంచుకోండి. మీరు నో అని చెబితే నేను రాజకీయాల్లోకి ప్రవేశించను. సమాజానికి నా నిస్వార్థ సేవ కొనసాగిస్తా. మీరు ఎస్ అంటే పాలిటిక్స్‌లోకి ప్రవేశించేం దుకు సిద్ధంగా ఉన్నాను. మీ అందరి ఆశీస్సు లతోనే నేను ఈ ప్రయాణాన్ని ఎప్పుడు, ఎవరితో ప్రారంభించాలనుకుంటున్నానో వెల్లడిస్తా.' అని వీడియోలో చెప్పారు.

రాఘవ లారెన్స్ పొలిటికల్ ఎంట్రీ తమి ళనాడు రాజకీయాల్లో ఓ కీలక మలుపు అనే చెప్పాలి. సీఎం విజయ్ టీవీకే పార్టీలో లారెన్స్ చేరబోతున్నారంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి స్థానాల్లో పోటీ చేసిన విజయ్ ఎమ్మె ల్యేగా ఎన్నికయ్యారు. పెరంబూర్ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగాలని నిర్ణయించుకుని తిరుచ్చి స్థానం వదులుకున్నారు. ఆ నియోజ కవర్గం నుంచి లారెన్స్ పోటీ చేయబోతున్నా రని ప్రచారం జరుగుతోంది. అయితే, లారెన్స్ దీనిపై ఎలాంటి కన్ఫర్మేషన్ ఇవ్వలేదు. పొలి టికల్ ఎంట్రీని కూడా ప్రజలు, అభిమానుల నిర్ణయానికే వదిలేశారు. లారెన్స్ కేవలం నటనతోనే కాకుండా సామాజిక సేవలోనూ ఎప్పుడూ ముందుంటారు. తన తల్లి పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనాథలు, వృద్ధులు, పిల్లలకు సాయం అందిస్తున్నారు. అలాగే, సోషల్ మీడియాలో సాయం అర్థించిన బాధితులకు కూడా తనకు తోచిన సాయం అందిస్తూ ప్రజల మనసుల్లో మంచి పేరు సం పాదించుకున్నారు. ఆయన పొలిటికల్ ఎంట్రీ కోసం అందరూ ఆసక్తి ఎదురుచూస్తుండగా తాజా ట్వీట్ తో దాదాపు క్లారిటీ ఇచ్చేశారు.

## నిలోఫర్ కేఫేకు అగ్నిమాపక శాఖ షాక్ ఎన్‌వోసీ రద్దు

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ బంజారాహి ల్స్‌లోని నిలోఫర్ కేఫేకు ఎన్‌వోసీ అగ్నిమాపక శాఖ రద్దు చేసింది. కేఫేలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘిం చినట్లు గుర్తించారు. నాలుగో అంతస్తులో అనుమతి లేకుండా రెస్టారెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎన్‌వోసీ రద్దు చేస్తూ ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలని యజమానికి డీజీ విక్రమ్‌సింగ్ హెచ్చ రించారు.

## మీనాక్షి పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు


**ఢిల్లీ, మహా :** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ కు సుప్రీంకోర్టు లోనూ ఊరట దక్కలేదు. మధ్యప్రదేశ్ నుంచి తన రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంలో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు స్పష్టం చేసింది. మీనాక్షి నటరాజన్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్.చందూర్కర్‌ల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. సీనియర్ లాయర్, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఆమె తరపున హాజరై వాదనలు వినిపించారు. ఎలాంటి క్రిమినల్ కేసులు ఆమెపై లేవని, కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని వివరించారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం ఆర్వో నామినేషన్ తిరస్కరణ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. అంతేకాదు, గతంలో ఇటువంటి తీర్పులు ఏమైనా ఉంటే న్యాయస్థానం ముందు ఉంచాలని సూచించింది. అభ్యర్థి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరిస్తే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించడమే సరైందని పేర్కొంది. అవసరమైతే హైకోర్టుకు వెళ్లాలని ధర్మాసనం తెలిపింది. అనంతరం పిటిషన్ విచారణకు అర్హత లేదంటూ కొట్టివేసింది. తెలంగాణలో నమోదైన కేసు వివరాలను మీనాక్షి తన అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొంటూ ఆమె నామినేషన్‌ను ఆర్వో తిరస్కరించిన సంగతి తెలిసిందే. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవింద్ శర్మ జారీ చేసిన ఒక ఉత్తర్వులో అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించిన మీదట మీనాక్షి నటరాజన్ తన నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం 26లో కోర్టు ఫిర్యాదును చేర్చకుండా అసంపూర్ణ అఫిడవిట్‌ను సమర్పించినట్లు తేలిందని పేర్కొన్నారు.

## రష్యా చమురుపై జైశంకర్ ఘాటు కౌంటర్

ఢిల్లీ, మహా: ఫిన్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై వచ్చిన ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నిర్ణయాలు దేశ ప్రయోజనాలు, ఇంధన అవసరాల ఆధారంగానే ఉంటాయని స్పష్టం చేశారు. 2022లో రష్యా చమురు కొనుగోళ్లను కొనసాగించాలని అమెరికానే భారత్‌ను ప్రోత్సహించిందని గుర్తుచేసిన ఆయన, ఈ అంశంపై భారత్‌ను ప్రశ్నించే నైతిక హక్కు యూరప్ దేశాలకు లేదన్నారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత మధ్య ప్రాచ్య చమురును యూరప్ పెద్ద ఎత్తున కొనుగోలు చేయడంతో భారత్ ప్రత్యామ్నాయంగా రష్యా చమురుపై ఆధారపడాల్సి వచ్చిందని వివరించారు. జైశంకర్ సమాధానంతో యూరప్ ప్రతినిధుల విమర్శలకు గట్టి కౌంటర్ లభించిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## గల్ఫ్ ఘటనలపై భారత్ ఆందోళన

ఢిల్లీ, మహా: గల్ఫ్ ప్రాంతంలో భారతీయ సిబ్బంది ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు జరిగాయన్న నివేదికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనలపై వివరణ కోరుతూ అమెరికా దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసినట్లు సమాచారం. సముద్ర మార్గాల్లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుల భద్రత దృష్ట్యా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) అప్రమత్తత సూచనలు జారీ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న వేలాది మంది భారతీయ సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ఇటీవలి దాడుల్లో భారతీయ నావికులు మృతి చెందినట్లు వచ్చిన వార్తలపై కేంద్ర ప్రభుత్వం విచారం వ్యక్తం చేస్తూ, సముద్ర భద్రతకు హామీ కల్పించాలని సంబంధిత వర్గాలను కోరింది.



### మహారాష్ట్రను ఒప్పించే వరకు

# కేబినెట్‌కు రానని కిషన్‌రెడ్డి చెప్పలేరా?



**ఢిల్లీ, మహా :** ఇప్పటి వరకు బీజేపీ ఓటు చోరీ మాత్రమే చేసిందని, ఇప్పుడు సీట్ చోరీ కూడా మొదలుపెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదన్న రేవంత్‌రెడ్డి, ఇందులో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. బీజేపీ ఇప్పటిదాకా గాడ్సేను ఆదర్శంగా తీసుకుందని అనుకున్నామని, అయితే ఇప్పుడు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌ను ఆదర్శంగా తీసుకుందంటూ సీఎం వ్యాఖ్యానించారు. కిమ్ లాగనే బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఉత్తరకొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, కానీ ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సంఖ్యా బలం లేకపోయినా మధ్యప్రదేశ్‌లో మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి నంబర్ లేకపోయినా, పోటీలో ఎందుకు నిల్చున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అటు ప్రజాస్వామ్య వ్యతిరేకిగా, ఇటు మహిళా వ్యతిరేకిగా బీజేపీ నిలబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదం నుంచి బయటపడేందుకే ఆ పార్టీ తమపై నేరపూరిత దాడికి దిగిందన్నారు.

**పవన్ ఎపుడైనా రావొచ్చు**

తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్‌పై మంత్రులు మాట్లాడారని చెప్పుకొచ్చారు. శాంతి భద్రతల కారణంతోనే పవన్ ఇటీవల తలపెట్టిన మీటింగ్‌కు అనుమతి ఇవ్వలేదని వివరించారు. ఏపీలో జగన్ సభలకు ఎందుకు అనుమతి ఇవ్వట్లేదో పవన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో చాలా సార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

**హిట్లర్ ఆదర్శమని ఎప్పుడూ చెప్పలేదు**

హిట్లర్ తనకు ఆదర్శమని ఎప్పుడూ చెప్పలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవాళ్లు ఎవరైనా హిట్లర్ ఆదర్శమని అంటారా అని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ చెప్పినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డితో మాట్లాడి అడ్డుకున్నట్లు కేటీఆర్ ప్రకటించారని సీఎం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డును కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డి కారణమని విమర్శించారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. ఎవరి వద్ద తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే తనకు చెప్పారని రేవంత్ అన్నారు. పోలవరం కోసం 4 మండలాలను ఏపీలో కలిపారని, అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా అని నిలదీశారు. మహారాష్ట్రను ఒప్పించే వరకు కేబినెట్‌కు రానని కిషన్‌రెడ్డి చెప్పలేరా అని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. తెలంగాణ కోసం ప్రధానితో కిషన్‌రెడ్డి ఒక్కసారైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఉన్న 8 మంది ఎంపీలంతా గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ప్రపంచానికి ఆ నవ్వులే తెలుసు

- కానీ ఆ నరకం మాకే తెలుసు!
- పవన్ అఖండ విజయం వెనుక కన్నీటి కథను బయటపెట్టిన అన్నా కొణిదెల.
- మోదీ గమనించిన ఆ కన్నీళ్లు రాజకీయాలవి కావు.
- ఎన్నో ఏళ్ల బాధ నుంచి పుట్టిన ఆనంద బాష్పాలు.
- ఓటమిని ఒప్పుకోవడానికి నిరాకరించిన నా భర్తను చూసి ఎంతో గర్వపడుతున్నానంటూ ఉద్వేగభరిత పోస్ట్.

**అమరావతి, మహా:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చరిత్ర సృష్టిస్తూ, మునుపెన్నడూ లేని విధంగా నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రస్థానం వెనుక ఉన్న కన్నీటి కథను ఆయన సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజ్నెవా) ప్రపంచానికి వెల్లడించారు. 'పవన్ కళ్యాణ్ అనే నేను' అంటూ ఆయన ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆ అద్భుతమైన క్షణాలను నెమరువేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె పెట్టిన ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. జనసేనాని సాధించిన ఈ చారిత్రక ఘట్టం కేవలం ఒక రాజకీయ విజయం మాత్రమే కాదని, ఒక వ్యక్తి తన ఆత్మగౌరవం కోసం, నమ్ముకున్న విలువల కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన సుదీర్ఘమైన, అత్యంత కఠినమైన పోరాటమని ఆమె ఉద్ఘాటించారు. గత 2019 ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం నుంచి తాజా 2024 ఎన్నికల్లో అప్రతిహత విజయకేతనం ఎగురవేసే వరకు పవన్ కళ్యాణ్ సాగించిన ప్రయాణం మాటల్లో చెప్పలేనంత బాధాకరమైనదని అన్నా కొణిదెల ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం ఎప్పుడూ కేవలం అంతిమ విజయాన్ని, ఆ తదనంతరం జరిగే సంబరాలను మాత్రమే చూస్తుందని, కానీ ఆ వెలుగుల వెనుక దాగిన అలసటను, వారు పడ్డ నిస్సహాయతను, ఎదుర్కొన్న అవమానాలను ఎవరూ పట్టించుకోరని ఆమె అన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఆయనను ప్రత్యర్థులు ఎగతాళి చేశారని, రకరకాల పేర్లు పెట్టి అత్యంత దారుణంగా మానసిక దాడికి పాల్పడ్డారని ఆమె ఆనాటి చేదు జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒక మనిషి సమాజం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరగని యుద్ధాలు చేస్తున్న సమయంలో, తాను ఇంట్లో పిల్లల భవిష్యత్తును కాపాడుకుంటూ, భయంతో, ఒకరకమైన ఒంటరితనంతో నిత్యం మానసిక సంఘర్షణకు గురయ్యానని ఆమె తన వ్యక్తిగత బాధను పంచుకున్నారు. తన నమ్ముకున్న సిద్ధాంతాల కోసం ఒక మనిషి ఇంకెంత కాలం ఇన్ని కష్టాలు భరించగలడు అని తాను ప్రతిరోజూ మథనపడేదాన్ని అని అన్నా ఎమోషనల్ అయ్యారు. తాము ఎన్నోసార్లు తీవ్రంగా మానసికంగా కుంగిపోయినప్పటికీ, తమ మనస్సాక్షిని చంపుకోలేక, నమ్ముకున్న ధర్మం కోసం నిలబడ్డామని ఆమె స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి విజయ వేడుకల సమయంలో సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన కన్నీళ్లను గమనించిన విషయాన్ని ఈ సందర్భంగా అన్నా కొణిదెల ప్రస్తావించారు. ఆ అపూర్వ విజయ క్షణాల్లో తన కళ్లలో సుడులు తిరిగిన కన్నీళ్లు రాజకీయ సంబంధమైనవి కావని, అవన్నీ ఎన్నో ఏళ్లుగా తమ మనసుల్లో గూడుకట్టుకున్న అంతులేని బాధ నుంచి తన్నుకొచ్చిన ఆనంద బాష్పాలని ఆమె స్పష్టం చేశారు. దేవుడు కొన్నిసార్లు మనుషులను అత్యంత కఠినంగా పరీక్షిస్తాడని, అడుగడుగునా అవమానాలకు గురిచేస్తాడని, కానీ అంతిమంగా అదే ప్రపంచం ముందు కోల్పోయిన ఆత్మగౌరవాన్ని వడ్డీతో సహా సగర్వంగా తిరిగి ఇస్తాడన్న నమ్మకం తమ జీవితాల్లో నిజమైందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా తన భర్త బాధ్యతలు స్వీకరిస్తున్న ఆ క్షణంలో తనకు కలిగిన ఏకైక భావన 'గర్వం' మాత్రమేనని ఆమె అన్నారు. ఎన్నడూ ఓటమిని ఒప్పుకోవడానికి నిరాకరించిన, కష్టాలకు తలవంచని నా భర్తను చూసి ఎంతో గర్వపడుతున్నానని చెబుతూ అన్నా కొణిదెల తన సందేశాన్ని ముగించారు. ఒక అగ్రశ్రేణి నాయకుడి పర్సనల్ లైఫ్, ఆ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులు అందించే మానసిక మద్దతు ఆ విజయాన్ని ఎంత పవర్ ఫుల్ గా మారుస్తుందో ఈ పోస్ట్ నిరూపించింది. అన్నా కొణిదెల చేసిన ఈ హృదయపూర్వక ప్రకటనతో పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, సగటు మనిషి ఆత్మగౌరవం కోసం నిలబడిన ఒక ఆదర్శ వ్యక్తి అని రాష్ట్ర ప్రజలకు మరోసారి బలంగా గుర్తింపు వచ్చినట్లయింది. ప్రధాని మోదీ ప్రస్తావన, పవన్ పడ్డ మానసిక క్షోభ గురించి ఆమె బహిరంగంగా మనసు విప్పడం, పవన్ కళ్యాణ్ పై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని మరింత ద్విగుణీకృతం చేసింది.

# పవన్ కల్యాణ్ ఎప్పుడైనా రావచ్చు.పోటీ చేసుకోవచ్చు!

- తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మాట్లాడితే మాత్రం దీటైన బదులిస్తాం.
- సభకు అనుమతి నిరాకరణ వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఉన్నాయి.
- ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.



**ఢిల్లీ, మహా :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ రాజకీయాల్లోకి ప్రవేశించడం, ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేయడంపై తమ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేపుతున్న పవన్ కల్యాణ్ వ్యవహారంపై ఆయన తొలిసారిగా అత్యంత స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ఆసక్తికర ప్రశ్నలకు తనదైన శైలిలో సూటిగా సమాధానాలిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ పౌరులైన ఎవరికైనా, ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే, ఎన్నికల్లో పోటీ చేసే ప్రాథమిక హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ తెలంగాణకు రావడాన్ని గానీ, రాజకీయాలు చేయడాన్ని గానీ ఎవరూ అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. తెలంగాణ గడ్డ ఎంతో విశాల హృదయం కలిగినదని, గతాన్ని ఒకసారి పరిశీలిస్తే ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది ఇక్కడికి వచ్చి స్థిరపడటమే కాకుండా, ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా గెలుపొందిన చరిత్ర ఉందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అలాంటి ప్రజాస్వామ్య వాతావరణం ఉన్న రాష్ట్రంలో పవన్ కల్యాణ్‌ను మాత్రమే ఎందుకు అడ్డుకుంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. "ఆయన ఎప్పుడైనా ఇక్కడికి రావచ్చు.. మళ్లీ పోవచ్చు.. ఇష్టముంటే ఎన్నికల్లో పోటీ కూడా చేసుకోవచ్చు" అంటూ ముఖ్యమంత్రి అత్యంత ఉదారంగా వ్యాఖ్యానించారు. ఒక పక్క స్వేచ్ఛను ఆహ్వానిస్తూనే, మరో పక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సున్నితమైన హెచ్చరిక కూడా చేశారు. ఎవరైనా సరే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగేలా మాట్లాడితే మాత్రం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అలా వ్యతిరేకంగా మాట్లాడినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు లేదా ప్రభుత్వం నుంచి అంతే దీటైన ప్రతిఘటన, సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల పవన్ కల్యాణ్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై తమ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి గట్టి కౌంటర్ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.

ఇక తెలంగాణలో జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై చెలరేగుతున్న రాజకీయ దుమారంపైనా రేవంత్ రెడ్డి ముగింపు పలికే ప్రయత్నం చేశారు. ఆ సభకు అనుమతి నిరాకరించడం వెనుక ప్రభుత్వ పెద్దల ప్రమేయం గానీ, ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు గానీ లేవని ఆయన స్పష్టం చేశారు. కేవలం శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందన్న పక్కా సమాచారంతో, భద్రతాపరమైన ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే స్థానిక పోలీసులు ఆ సభకు అనుమతి నిరాకరించారని వివరించారు. భారీ జనసమీకరణ జరిగే బహిరంగ సభలు, ర్యాలీల సందర్భంగా కొన్నిసార్లు లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకునే పోలీసు శాఖ స్వతంత్రంగా ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఇదే సందర్భంలో ఆయన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను కూడా ప్రస్తావించారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టే సభలు, ర్యాలీలకు సైతం అక్కడి ప్రభుత్వం, పోలీసులు కొన్ని సందర్భాల్లో భద్రతా కారణాల దృష్ట్యా అనుమతులు నిరాకరించిన ఘటనలు ఉన్నాయన్న వాస్తవాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎక్కడైనా పోలీసుల ఆలోచనా విధానం శాంతి భద్రతలను కాపాడటం చుట్టూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా పవన్ కల్యాణ్‌కు దేశ రాజ్యాంగం కల్పించిన అన్ని ప్రజాస్వామ్య హక్కులు ఉన్నాయని, ఆయనకు ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ తాజా వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భవిష్యత్తులో తెలంగాణలో పవన్ కల్యాణ్ వేయబోయే రాజకీయ అడుగులపై తీవ్ర ఆసక్తి నెలకొన్న ప్రస్తుత తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ సునిశిత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సరికొత్త సమీకరణాలకు తెరతీసేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మన దగ్గర ప్రాణాలు నిలిపే వ్యాక్సిన్ ఉంది

- శత్రువుల గుండెలు చీల్చే బ్రహ్మోస్ ఉంది.
- హైదరాబాద్ లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గర్జన.



**హైదరాబాద్, మహా :** "శత్రువు కన్నెర్రజేస్తే వాడి గుండెల్లో దడ పుట్టించే బ్రహ్మోస్ క్షిపణి మన దగ్గర ఉంది.. అలాగే యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న రోగాలను నయం చేసే దివ్యమైన వ్యాక్సిన్ కూడా మన దగ్గరే ఉంది. మందులైనా, ఆయుధాలైనా స్వదేశీ పరిజ్ఞానంతో సృష్టించగల సత్తా నేటి నవభారత దేశానిది" అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఒక భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని 12 ఏళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనా విజయాలను, దేశం సాధించిన అద్భుత ప్రగతిని ప్రజల ముందు ఆవిష్కరించారు. ఒకప్పుడు మన దేశం వైపు చూడాలంటేనే విదేశీ పెట్టుబడిదారులు భయపడే వాతావరణం ఉండేదని, కానీ నేడు అదే విదేశాలు మన దేశంతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పోటీ పడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో ప్రజల సంపూర్ణ ఆశీస్సులు, అచంచలమైన అభిమానం దక్కించుకున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన ఉద్ఘాటించారు. అంతర్జాతీయ వేదికలపై నవ భారతం తన గళాన్ని బలంగా వినిపిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ గర్వంగా చెప్పారు. గతంలో భారతదేశం ఏదైనా చెబితే ప్రపంచ దేశాలు పెడచెవిన పెట్టేవని, మన మాటలకు ఏమాత్రం విలువ ఉండేది కాదని ఆయన గుర్తుచేశారు. కానీ, ప్రధాని మోదీ అధికారం చేపట్టిన ఈ పన్నెండేళ్ల కాలంలో అంతర్జాతీయ సమాజంలో భారతదేశ ప్రతిష్ఠ అమాంతం పెరిగిందన్నారు. ఈనాడు అంతర్జాతీయ వేదికలపై భారతదేశం ఏది చెప్పినా, ఎలాంటి కీలక నిర్ణయం తీసుకున్నా యావత్ ప్రపంచం ఎంతో శ్రద్ధగా ఆలకిస్తోందని, గ్లోబల్ లీడర్‌గా భారత్ ఎదిగిందని ఆయన సగర్వంగా ప్రకటించారు. దేశ అంతర్గత భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని, ప్రధాని మోదీ ఉక్కుపాదంతో నక్సలిజాన్ని దేశంలో దాదాపుగా లేకుండా చేశామని రక్షణ మంత్రి సగర్వంగా ప్రకటించారు. దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న ఆర్టికల్ 370ని సమూలంగా రద్దు చేసి, అక్కడ శాంతిభద్రతలను పునరుద్ధరించామని గుర్తుచేశారు. ఒకప్పుడు ఉగ్రవాదులకు అడ్డాగా ఉండి అల్లర్లతో అట్టుడికిన కాశ్మీర్‌లోని ప్రతిష్ఠాత్మక లాల్ చౌక్‌లో నేడు జాతీయ జెండా (తిరంగా) సగర్వంగా, స్వేచ్ఛగా రెపరెపలాడుతోందని, ఇది నవభారత సంకల్పానికి నిదర్శనమని ఆయన అన్నారు. శాంతి నెలకొనడంతో కాశ్మీర్ లోయకు కొత్తగా భారీ ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా, అక్కడ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి లాంటి పండుగ వేడుకలు జరుపుకోవడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం చేస్తున్న కృషిని రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిడివి గత పన్నెండేళ్లలో ఏకంగా రెట్టింపు అయిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో రూ.5 వేల 500 కోట్ల రైల్వే బడ్జెట్‌ను మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో జౌళి రంగాన్ని మరింత అభివృద్ధి చేసి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో, గత నెలలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పీఎం మిత్రా' మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను లాంఛనంగా ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత అనే మూడు మూలస్తంభాలపై ఎన్డీయే ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తోందని, భవిష్యత్తులోనూ తెలంగాణ ప్రజల ఆశీర్వాదం బీజేపీకే ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.



# సదరం పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా సదరం పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య వెల్లడించారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలో గల పాత వైద్య కళాశాల భవనంలో వికలాంగుల కోసం తలపెట్టిన యుడిఐడి, సదరమ్ పునరుద్ధరణ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవనంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించి పనుల వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సదరం కేంద్రానికి వచ్చే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి కల్పించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ శ్రీధర్, పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్, టీజీఎంఐడీసీ సైట్ ఇంజనీర్ శివ, ఏపీఎం రాజ్‌కుమార్, డీపీఎం అన్నాజీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి గల సర్వే నంబర్ 88, 89 భూములపై వచ్చిన ఫిర్యాదుల విచారణలో భాగంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి మున్సిపల్ కమిషనర్, ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు లతో కలిసి వివాదాస్పద భూములు, వాటి రికార్డులను పరిశీలించారు. భూముల సరిహద్దుల పరిశీలన, విచారణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు చెప్పారు. క్షేత్రస్థాయి సర్వేను వేగవంతం చేసి నివేదికను త్వరితగతిన సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, ఏడీఎస్, ఎల్ఆర్, ఇతర రెవెన్యూ ధికారులు పాల్గొన్నారు.



# ఏఐటియుసి ఆధ్వర్యంలో శాంతిఖని గని పై ధర్నా

**కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేత**

**బెల్లంపల్లి, మహా :** శాంతిగని మైన్ మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ధర్నా కార్యక్రమం మంతెన రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్ హాజరయ్యారు. కార్పొరేట్ స్థాయిలో అమలు కాని సమస్యల మీద 30 డిమాండ్ల మీద సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని కార్మికులందరూ సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు నివ్వడం జరిగింది ఇందులో భాగంగా శాంతిఖని మైన్ లో సమస్యల కోసం కూడా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 36 లెవెల్, 37లేవల్ నుండి 49లెవెల్ వరకు వెంటిలేషన్ను మరియు తాగునీటిని కార్మికుల సరిపడా అందించాలి, కేజీ టైమింగ్స్‌ను పాత పద్ధతిలోనే నడిపించాలి, డెసిగ్నేషన్ ఫేస్ వర్కర్లను శాంతిఖని మైన్ కి రప్పించాలి, ఖాళీగా ఉన్న పోస్టులను యాక్టింగ్ చేస్తున్న వారికే వెంటనే ప్రమోషన్ కల్పించి భర్తీ చేయాలి, మెయిన్ గేట్ నుండి ఇంటర్నల్ రోడ్స్ పూర్తిగా పాడైనందున కొత్తగా రోడ్లు వేయాలని తదితర డిమాండ్ల మీద కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా చేసి శాంతిఖని మేనేజర్ సంజయ్ కుమార్ సింహ కి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దాడి రమేష్, సంతోష్ కుమార్, రాజలింగ్ సార్, మంతెన భాస్కర్, శ్రీకాంత్, సారయ్య, రాజయ్య, మరియు సేఫ్టీ కమిటీ సభ్యులు మైన్స్ కమిటీ సభ్యులు, వర్క్ మైన్ ఇన్స్పెక్టర్లు, టెంపుల్ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీచ్‌లో అందాల సెగలు..



అందాల చిన్నది కాంతార నటి సప్తమి గౌడ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం.

**కాంతారా నటి**

ఈ కన్నడ బ్యూటీ 2020 పాప్‌కార్న్ మంకీ టైగర్ సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే తన కంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది.

**సప్తమి గౌడ**

జూన్ 8 1996లో కర్ణాటక రాజధాని బెంగళూరులో జన్మించిన ఈ ముద్దుగుమ్మ సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొంది, స్విమ్మింగ్ పోటీల్లో అనేక పట్టాలు సంపాదించుకుంది.

**కర్ణాటకలో జన్మించిన బ్యూటీ**

ఇక నటనపై ఉన్న ఆసక్తితో ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాలా తక్కువ సమయంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

**చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ**

ముఖ్యంగా స్టార్ హీరో రిషబ్ శెట్టి కాంతారా మూవీలో అవకాశాన్ని అందుకొని, బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడమే కాకుండా పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు సంపాదించుకుంది.

**కాంతారా మూవీ**

ఇక ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. కన్నడలోనే కాకుండా టాలీవుడ్‌లో కూడా ఫుల్ బిజీ అయిపోయింది వరసగా సినిమాలు చేస్తుంది.

**క్రేజ్**

ఈ అందాల ముద్దుగుమ్మ తెలుగులో నితిన్ సరసన తమ్ముడు మూవీలో నటించింది. కానీ ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోవడంతో ఈ ముద్దుగుమ్మకు అంతగా గుర్తింపు రాలేదు.

**తమ్ముడు మూవీ**

తాజాగా బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఆ ఫొటోల్లో ఈ ముద్దుగుమ్మ అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# నువేక్ష అందాల విందుకు నెటిజన్లు క్లీన్ బౌల్డ్



నువేక్ష గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. ప్రస్తుతం యూత్ క్రష్‌గా మారింది ఈ ముద్దుగుమ్మ.నువేక్ష 'ఇప్పుడు కాక ఇంకెప్పుడు' అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి చిత్రం తోనే యూత్ ని బాగా ఆకట్టుకుందిఆ తరువాత కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'సెబాస్టియన్' సినిమాలోనూ నువేక్ష హీరోయిన్ రోల్ చేశారు.అంతే కాకుండా హిట్: ఫస్ట్ కేస్ సినిమాతో బాలీవుడ్‌కి కూడా అడుగుపెట్టి తన టాలెంట్‌ను పరిచయం చేసింది ఈ చిన్నది.ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం స్నేహం అనే చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. నువేక్ష సోషల్ మీడియా లో ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. నువేక్ష స్టైలింగ్, గ్లామర్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంటుంది. తాజా ఫోటోల్లో నువేక్ష తన స్వాగ్‌తో ఫ్యాషన్‌కి కొత్త డైమెన్షన్‌ను చూపించింది. ఆమె టాలెంట్‌కు సరైన గ్లామర్ తోడైతే సినిమా ఆఫర్లు వరదలా వచ్చిపడతాయనడంలో సందేహం లేదంటున్నారు ఫ్యాన్స్.

# చరిత్రలో ఇలాంటి చిత్రం రాలేదు..!

ప్రేమ, యాక్షన్, సెంటిమెంట్ వంటి కమర్షియల్ అంశాలతో చాలా చిత్రాలు వస్తుంటాయి. అయితే సహజత్వం కూడిన మనసును హత్తుకునే చిత్రాలు చాలా తక్కువగానే వస్తుంటాయి.తాజాగా రూపొందిన అలాంటి చిత్రం హబిబి. ఒక మధ్య తరగతికి చెందిన ఇస్లామిక్ కుటుంబం నేపథ్యంలో రూపొందిన చిత్రం ఇది. మూడు తరాలుగా చేనేత వృత్తి నమ్ముకుని అత్యంత సాధారణ జీవితాన్ని అనుభవించే ఆ కుటుంబంలోని ఒక వ్యక్తి డబ్బు సంపాదించాలి, సంతోషంగా జీవించాలని భావించి, కొత్తగా పెళ్లి చేసుకుని భార్యను కూడా వదిలి దుబాయ్‌కి వెళ్తాడు. అక్కడ పలు ఏళ్లు పని చేసే సంపాదించిన డబ్బుతో సొంత ఊరికి తిరిగి వస్తాడు. అదే విధంగా తన అన్నయ్య కొడుకును కూడా దుబాయ్ కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాడు. అయితే చదువుకునే రోజుల్లోనే సహా విద్యార్థినిపై మనసు పడ్డ అతను ఆమెకు దూరం కావడం ఇష్టం లేక దుబాయ్ కి వెళ్లడానికి అయిష్టత వ్యక్తం చేస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ప్రేయసికి దూరం కావలిసిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో అతను కూడా దుబాయ్ కి వెళ్తాడు. తిరిగి వచ్చిన తరువాత మరో యువతితో కుటుంబ సభ్యులు పెళ్లి ప్రయత్నాలు చేస్తారు. ఆ పెళ్లి జరిగిందా ? మొదట ప్రేమించిన యువతి ఏమైయ్యింది? వంటి పలు ఆసక్తికరమైన అంశాలతో అత్యంత సహజత్వంగా రూపొందిన చిత్రం హబిబి. ఇస్లామీయ సమాజంలోని ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లలను యధార్థంగా తెరపై ఆవిష్కరించిన ఈ చిత్రానికి మీరా కదిరవన్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతలను నిర్వహించారు. సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా ప్రధాన పాత్రను పోషించిన ఇందులో నటి మాళవిక మనోజ్ మరో ముఖ్య పాత్రను పోషించారు. శ్యామ్ సి ఎస్.సంగీతాన్ని అందించిన ఈ చిత్రాన్ని నేశం ఎంటర్‌టైన్మెంట్ ,జీకేఎస్ బ్రోస్ ప్రొడక్షన్స్ సంస్థలు కలిసి



నిర్ణయించాయి.కాగా నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని రోమియో పిక్చర్స్ అధినేత రాహుల్ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇలాంటి చిత్రం గత 110 ఏళ్ల సినీ చరిత్రలో రాలేదని ప్రధాన పాత్రను పోషించిన దర్శకుడు కస్తూరి రాజా పేర్కొన్నారు.



# ధనుష్-శివ కాంబోలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్?

సినీ రంగంలో క్రేజీ కాంబినేషన్‌పై ఆసక్తి ఎక్కువగానే ఉంటుంది అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అలాంటి కొత్త కాంబోకు శ్రీకారం పడనుందా అంటే కోలీవుడ్లో అవుననే సమాధానమే వస్తోంది. కథానాయకుడిగా, దర్శకుడు, నిర్మాతగా బిజీగా ఉన్న నటుడు ధనుష్. ఈయన ఇప్పుడు చేతి నిండా చిత్రాలతో బిజీగా ఉన్నారు. అయినప్పటికీ తనను వెతుక్కుంటూ వస్తున్న మంచి కథలను వదులు కోవడం లేదు. తాజాగా దర్శకుడు శివ చెప్పిన కథ నచ్చడంతో అందులో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. సూర్య కథానాయకుడిగా శివ ఇంతకు ముందు దర్శకత్వం వహించిన కంగువ చిత్రం పూర్తిగా నిరాశపరిచింది. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న శివ నటుడు అజిత్ హీరోగా చిత్రం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఇప్పట్లో తెరకెక్కే అవకాశం లేకపోవడంతో ధనుష్ తో చిత్రం చేయడానికి రెడీ అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ టాలీవుడ్ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు తెలిసింది. ఈ సంస్థ ఇటీవల కోలీవుడ్లో చిత్రాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతుందని చెప్పవచ్చు. ఇటీవల అజిత్ హీరోగా గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి భారీ చిత్రాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఇప్పుడు శివ దర్శకత్వంలో రూపొందించబోతున్నది యాక్షన్ ఎంటర్‌టైనర్ కథా చిత్రంగా ఉంటుందని సమాచారం. ఈచిత్రం కోసం నటుడు ధనుష్ 2027 జనవరి నుంచి కాల్ షీట్స్ కేటాయించినట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు అన్నది గమనార్హం.

# 'ఓజీ' మళ్లీ వస్తున్నాడు..ఎప్పుడు అనేది ఆయనే చెబుతారు



సుజిత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం ఓజీ(OG). ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటించగా, బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా చేశాడు. ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషించారు. గతేడాది సెప్టెంబరులో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు కానీ పవన్ ఫ్యాన్స్‌కి మాత్రం ఆకట్టుకుంది. ఈ చిత్రానికి పార్ట్ 2 చేసే అవకాశం ఉందని ప్రమోషన్స్‌లోనే చెప్పాడు సుజీత్. ఓజీ' ప్రీక్వెల్, సీక్వెల్ ఉంటాయని పవన్ కల్యాణ్ కూడా వెల్లడించారు. అయితే పార్ట్ 2 ఎప్పుడు ఉంటుందనేది మాత్రం ఇద్దరు క్లారిటీ ఇవ్వలేదు. రాజకీయంగా పవన్ బిజీ కావడంతో ఓజీ 2 రావడం కష్టమే అని అంతా అనుకున్నారు. ఇలాంటి సమయంలో అభిమానులకు శుభవార్త చెప్పాడు పవన్. 'ఓజీ 2'అప్‌డేట్ ఇచ్చాడు.'ఇచ్చిన మాట ప్రకారమే ఆయన చేస్తారు. అయితే ఎప్పుడు అనేది ఆయనే చెబుతారు. విదేశాల నుంచి సుజీత్ తిరిగి వచ్చిన తర్వాత చర్చలు మొదలవుతాయి' అంటూ పవన్‌కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ట్వీట్ చేసింది. దీంతో ఓజీ 2 కచ్చితంగా ఉంటుందనే విషయాన్ని క్లారిటీ ఇచ్చారు. అయితే ఎప్పుడు పట్టాలెక్కుతుందనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ప్రస్తుతం సుజిత్.. నానితో ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ మూవీ షూటింగ్‌ని కూడా ప్రారంభించారు. ఈ చిత్రం పూర్తయిన తర్వాత ఓజీ2 ప్రాజెక్టును మొదలు పెట్టాలని సుజిత్ భావిస్తున్నాడట.

# సింగ్ గీతంలాంటి సినిమా ఇప్పటివరకూ రాలేదు: నిర్మాత నాగ్ అశ్విన్



''సింగీతం శ్రీనివాసరావుగారు 14 ఏళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం వహించిన చిత్రం 'సింగ్ గీతం'. ఇలాంటి సినిమా ఇప్పటివరకు రాలేదు'' అని నిర్మాత నాగ్ అశ్విన్ తెలిపారు. ఆయాన్, అహల్యా బమ్రూ జంటగా శాలిని కొండెపూడి కీలక పాత్ర పోషించిన చిత్రం 'సింగ్ గీతం'. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్‌పై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ మూవీ నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నాగ్ అశ్విన్ మాట్లాడుతూ– ''ఏడాదిగా నేను, దేవిశ్రీ ప్రసాద్‌గారు, మా టీమ్ అందరం సింగీతంగారితో ప్రయాణం చేసి, ఇలాంటి సినిమా ఎలా తీయాలో నేర్చుకుంటూ ఈ చిత్రాన్ని రూపొందించాం. సింగీతంగారి స్టైల్లో చేసిన మరో సరికొత్త ప్రయోగం ఇది. నేను 10 ఏళ్ల వయసులో 'ఆదిత్య 369' సినిమా చూసి, స్ఫూర్తి పొందాను. ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా చూసి మరో 10 ఏళ్ల కుర్రాడు కూడా స్ఫూర్తి పొందాలన్నది మా ఆశ'' అని పేర్కొన్నారు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034